విశాలాంధ్ర శ్రీకాకుళం

సంతబొమ్మాలిలో ఆటిజం దినోత్సవ ర్యాలీ

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : ప్రపంచ ఆటిజం దినోత్సవం సందర్భంగా సంతబొమ్మాళి లో బుధవారం ర్యాలీ నిర్వహించారు. పిల్లల్లో వయసుకు తగ్గ మానసిక ఎదుగుదల లేకపోవడం వల్ల వచ్చే ఈ వ్యాధి రావడానికి కారణాలు, వాటి లక్షణాలు, ఆటిజం వైకల్యం తగ్గించడానికి తీసుకోవలసిన జాగ్రత్తలు, మెలకువలు మండల విద్యాశాఖ అధికారులు జే. చిన్నవాడు, డి. అర్జునుడు వివరించారు. ఇలాంటి వారి కోసం, అలాగే దివ్యాంగుల కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న పలు కార్యక్రమాలు గూర్చి వివరిస్తూ సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. సమాజానికి అవగాహన కలిగేలా నిర్వహించిన ర్యాలీలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కామరాజు, సహిత విద్య ఉపాధ్యాయులు బి.భాస్కరరావు, బి.అచ్యుతరావు, ఎస్. రాంబాబు, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అక్కుపల్లి తీరానికి చేరిన మత్స్యకారుల మృతదేహాలు

- సముద్ర తీరాన మృతుల కుటుంబ సభ్యుల ఆర్తనాదాలు
- పలాస ఎమ్మెల్యే శిరీష చొరవతో రూ.20 లక్షల రూపాయల ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు : మండలం మంచినీళ్లపేట గ్రామానికి చెందిన నలుగురు మత్స్యకారులు వేటకు వెళ్లిన బోటు బోల్తా పడడంతో ఇద్దరు మాత్సకారులు బుంగ ధనరాజు, వంక కృష్ణరావులు సముద్రంలో గల్లంతు కావడం విధితమే. వారి ఆచూకీకై మెరైన్ పోలీసులతో పాటు నేవీ హెలికాప్టర్ తో గాలింపు చర్యలు చేపట్టారు. వారి ఆచూకీ లభ్యం కాలేదు. చివరకు బుధవారం అక్కుపల్లి డోకలపాడు సముద్ర తీరానికి మృతదేహాలు చేరాయి. అప్పటికే తీరం చేరుకున్న గ్రామస్తులు మృతుల కుటుంబ సభ్యుల ఆర్తనాదాలు మిన్నంటాయి. ఈ విషయం తెలుసుకున్న పలాస శాసన సభ్యులు గౌతు శిరీష సముద్ర తీరానికి చేరి అక్కడికి అక్కడే శవపంచనామాలు జరిపించి కుటుంబ సభ్యులకు మృతదేహాలను అప్ప గించారు. అనంతరం భాధిత కుటుంబాల పరిస్థితిని రాష్ట్ర మత్స శాఖా మంత్రి కింజరాపు అచ్చ నాయుడుకు వివరించారు. మంత్రి అచ్చె న్నాయుడు వెంటనే స్పందించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లారు. మృతి చెందిన ఇద్దరు మత్స్యకారుల కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 5లక్షలు మత్స శాఖ నుండి 5 లక్షలు రూపాయిలను ఆర్థిక సహాయం ప్రకటించారు. దీనిని త్వరలో అందజేస్తామని గౌతు శిరీష తెలిపారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. ఆ కుటుంబాలకు సొంత ఆడపడుచుగా తక్షణంగా స్పందించటం ఆమె ఉదార గుణం తెలియజేస్తుందని మత్స్యకార కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.

మత్స్యకారుల కుటుంబాలకు రూ. 20 లక్షల నష్టపరిహారం : రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు

వజ్రపుకొత్తూరు మండలం మంచినీళ్ల పేటకు చెందిన ఇద్దరు మత్స్యకారులు ధనరాజు, కృష్ణ మంగళవారం సముద్ర వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన నేపథ్యంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రత్యేక చొరవతో రాష్ట్ర ప్రభుత్వం నుండి రూ. 20 లక్షల నష్టపరిహారం ప్రకటించారు.ఈ పరిహారంలో భాగంగా, రాష్ట్ర ప్రభుత్వం రూ. 5 లక్షలు, మత్స్య శాఖ నుండి మరో రూ. 5 లక్షలు ప్రకటించగా, మొత్తంగా ఒక్కో కుటుంబానికి రూ. 10 లక్షలు అందించనున్నారు. ప్రభుత్వ నిర్ణ యంతో మృతుల కుటుంబాలకు అండగా నిలిచినట్లు మంత్రి తెలిపారు.ఇలాంటి ఘటనలు పునరా వృతం కాకుండా ఉండేందుకు ప్రభుత్వం అన్ని విధాల చర్యలు తీసుకుంటుందని భరోసా ఇచ్చారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా మత్స్యకారులకు తగిన సూచనలు, సలహాలు అందించి, ప్రమాద నివారణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు.

రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకార కుటుంబాలకు అండగా

ఈ పరిణామంపై మంత్రి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం మృతుల కుటుంబాలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు. మత్స్యకారుల భద్రతకు అవసరమైన అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఇదే సమయంలో, సముద్ర వేటకు వెళ్లే మత్స్యకారులకు అత్యవసర భద్రతా చర్యలపై స్పష్టమైన మార్గ దర్శకాలు అందించాలని, వారికి అవసరమైన సహాయం ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమానికి కట్టుబడి ఉందని ఆయన తెలిపారు.

మృతుల కుటుంబాలను కోత పరామర్శ

విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు : మండలం మంచినీళ్లపేట గ్రామానికి చెందిన మత్స్య కారులు జీవన భృతి కోసం చేపల వేటకు వెళుతూ ఆకస్మిక ప్రమాదం జరిగి సముద్రంలో మునిగి పోయి ఇద్దరు మత్సకారులు మృతి చెందడం పట్ల పలాస నియోజక వర్గం జనసేన నాయకులు కోత పూర్ణ చంద్రరావు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. బుధవారం మంచినీళ్ల పేట గ్రామానికి వెళ్లి మృతుల కుటుంబాలను పరామర్శించి తన విచారాన్ని వ్యక్తం చేశారు. మృతి చెందిన మత్స్యకారులు బుంగ ధనరాజు, వంక కృష్ణారావులు ఇద్దరు కూడా అతి చిన్న వయసులోనే మరణించడం బాధాకరమన్నారు. రెండు కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియ జేశారు. ఈయనతో పాటు జనసేన నాయకులు కొమర ఈశ్వరరావు (సొసైటీ అధ్యక్షులు) దుమ్ము శ్రీను, సింగిరి వేణు, సవరయ్య, శిస్ట్ శంకర్, మేడిశెట్టి నరసింహమూర్తిలు ఉన్నారు.

వినోదాల బాల - ఆనంద హేల

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : బుధ వారము నాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దండుగోపాల పురం నందు 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశములో పాటశాల ప్రధానో పాధ్యా యులు కె.చైతన్యగారు మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులు 72 మంది తప్పకుండా ఉత్తీర్ణులు అవుతారని, అందరూ కూడా పైతరగతులలో తప్పకుండా జాయిన్ అయ్యి చదువు కొనసాగించాలని, అక్కడ మంచి ప్రవర్తనతో మెలిగి ఈ పాఠశాలకు, తల్లితండ్రులకు, ఊరికి మంచి పేరు తీసుకువచ్చి మంచిగా స్థిరపడాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయుల విద్యార్థులతో గల వారి అనుభూతులను వ్యక్తపరిచారు. విధ్యార్థులు పాటశాలలోని వారి అనుభవాలను నెమరు వేసు కున్నారు. ఈ సంధ్బరంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థులు 4 గంటల పాటు జానపద గీతాలు, జాగృతిగేయాలకు చేసిన నృత్యాలు విద్యార్థులను, వారి తల్లదండ్రులను, గ్రామ స్తులను బాగా ఆకట్టకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు భాస్కరరావు, వీరభద్రరావు, ఆది కేశవరెడ్డి, తిరుపతిరావు, లక్ష్మీకాంతం, నాగేశ్వరరావు, లక్ష్మి, పార్వతి, రాము, ఉమ, చిన్నారావు, రవికుమార్, విజయలక్ష్మి, మార్కండేయులు, దయాసాగర్ పాటశాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వాకింగ్ దిన చర్యలో భాగం కావాలి

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : సమాజంలో ప్రతీ ఒక్కరూ ఎంత బిజీగా ఉన్నా వయస్సుతో సంబంధం లేకుండా నిత్యం వాకింగ్ చేయాలని తద్వారా సంపూర్ణ ఆరోగ్యం సాధ్య పడుతుందని శ్రీకాకుళం నగరానికి చెందిన స్టార్ వాకర్స్ క్లబ్ ప్రతినిధులు గేదెల ఇందిరాప్రసాద్, శాసపు జోగినాయుడు, పీజీ గుప్తా, గుడ్ల జగ్గారావులు అన్నారు. బుధవారం శ్రీకాకుళం ఆర్ట్స్ కళాశాల ఆవరణలో స్టార్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ నడక దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నడక వల్ల కలిగే ఉపయోగాలు వివరించారు. సామాజిక సేవా కార్యక్రమాలు పెద్ద ఎత్తున వాకర్స్ ఇంటర్నేషనల్ సంస్థ చేపడుతుందని అందులో స్టార్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. జాతీయ వాకింగ్ దినోత్సవ సందర్భంగా నూతనంగా 11 మంది సభ్యులు స్టార్ మహిళా వాకర్స్ క్లబ్ లో చేరారు. యాంత్రిక జీవితంలో ప్రతీ ఒక్కరూ విధిగా నడక వ్యాయామము చేస్తూ ఆరోగ్యాన్ని మెరుగు పరుచుకోవాలని సూచించారు. ఆరోగ్య భారత్ ఆవిష్కరణలో నడక సంఘాలు చేస్తున్న కృషి మరువరానిధని అన్నారు. నూతన సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. శ్రీకాకుళం నగరంలో ఇంటింటికీ వెళ్లి నడక వల్ల కలిగే ఉపయోగాలు, ప్రయోజనాలు వివరించి పెద్ద ఎత్తున వాకింగ్ క్లబ్స్ లో సభ్యత్వాలు చేర్పిస్తామని అన్నారు. ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ఆరోగ్యాన్ని కాపాడే సంస్థలు ఒక్క వాకర్స్ ఇంటర్నేషనల్ సంస్థ మాత్రమేనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్టార్ వాకర్స్ క్లబ్ ప్రతినిధులు బీవీ రవిశంకర్, జెసి పట్నాయక్, అడపా శాంతి, జ్యోతి, గేదెల లక్ష్మీ, డాక్టర్ జి . ఎన్ రావు, ఎం. మల్లిబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై తక్షణమే పరిష్కారం : ఎమ్మెల్యే గొండు శంకర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : నియోజక వర్గంలో ప్రజలు వారి సమస్యలను నేరుగా తమ దృష్టికి తేవాలని సమస్య పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామని శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ అన్నారు. బుధవారం తన క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. శ్రీకాకుళం, గార శ్రీకాకుళ పట్టణంలోని ప్రజలు నేరుగా వచ్చి తమ సమస్యలను విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు సమస్యలు తమ దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులు సంప్రదించి సమస్య పరిష్కరించే దిశగా ప్రయత్నాలు చేస్తామని ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. కూటమి ప్రభుత్వములో ప్రజా సమస్యలకే పెద్దపీట వేస్తున్నామని, ఎవరికి ఏ సమస్య వచ్చినా నిరభ్యంతరంగా వారి సమస్యలను తెలపవచ్చని తక్షణమే చర్యలకు ఆదేశాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని, సమస్యలు పరిష్కారం వెంటనే జరుగుతుందని తెలిపారు. సమస్యలు పరిష్కరించడంతో ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రజా దర్బార్ కు అధిక సంఖ్యలో ప్రజల వచ్చి సమస్యలపై వినతలు అందజేశారు.

మృతుల కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా : ఎమ్మెల్యే గౌతు శిరీష

విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు : మత్స్యకారులకు ఎల్లవేళలా కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. బుధవారం వజ్రపుకొత్తూరు మండలం మంచినీళ్ల పేట గ్రామానికి చెందిన ఇద్దరు మత్స్యకారులు చేపల వేటకు వెళ్లి మృతవాత పడగా, వారి కుటుంబాలను ఎమ్మెల్యే శిరీష ఓదార్చి ఎక్స్ గ్రేషియా ప్రకటించారు. ఒక్కో మృతుని కుటుంబానికి ప్రభుత్వం తరఫున రూ. 5 లక్షలు, ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మరో రూ. 5 లక్షలు ప్రకటించారు. అంతకు ముందు ఆ గ్రామాన్ని సందర్శించి బాధిత కుటుంబాలను కలసి ఓదార్చారు. మృతుని కుటుంబ సభ్యులకు ప్రభుత్వం తరుపున సాయం ప్రకటించారు. అలాగే బోల్తాపడి పాడైన బోటుకు రూ. 50 వేల పరిహారం, ఇంజిన్,వలలు అందజేశారు. ఘటనపై సమాచారం అందించిన వెంటనే స్పందించి ఎక్స్ గ్రేషియా ప్రకటించిన సీఎం చంద్రబాబు నాయుడు తో పాటు రాష్ట్ర మత్స్య శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నయుడు, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడులకు బాధిత కుటుంబాల తరపున ఎమ్మెల్యే శిరీష కృతజ్ఞతలు తెలిపారు.

ప్రభుత్వ కాలేజీల బలోపేతమే లక్ష్యం : ఎమ్మెల్యే మామిడి గోవిందరావు

విశాలాంధ్ర - హిరమండలం/ పాతపట్నం : బుధవారం పాతపట్నం ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర ద్వారా ఉచిత పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలను పాతపట్నం నియోజక వర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు చేతులు మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోవిందా రావు మాట్లాడుతూ ప్రభుత్వ కాలేజీల బలోపేతమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని, విద్యార్థులకు మౌలిక సదుపా యాలు కల్పించడంతో పాటు ఉచిత మధ్యాహ్న భోజనం, పాఠ్యపుస్తకాలు, యూనిఫాం అందిస్తున్నదని పేద పిల్లల తల్లిదండ్రులకు కొంచెం భారం తగ్గుతుందని విద్యార్థులకు పాఠ్యాంశ పుస్తకాలతో పాటు, నోట్ బుక్స్ కూడా ప్రభుత్వంఅందజేస్తుందన్నారు. అలాగే గత ప్రభుత్వం విద్యా వ్యవస్థను పూర్తిగా భ్రష్టు పట్టించిందని ప్రభుత్వ కళాశాలకు, స్కూళ్లకు పనులు ఏమీ జరగలేదని. నాడు నేడు పేరుతో పాఠశాలల రూపురేఖలు మార్చేశామంటూ మాజీ సీఎం జగన్ డప్పు కొట్టుకున్నారని అన్నారు. అలాగే కాలేజీ యాజమాన్యం ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల జాగ్రత్త వహించాలని, కాలేజీ పరిసరాలకు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని కాలేజీలో విద్యార్థులకు తాగునీరు కలుషితం లేకుండా చూసుకోవాలని అధ్యాపకులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్య క్రమంలో జూనియర్ కళాశాల అధ్యాపకులు, మరియు మండల కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అరాచక శక్తుల ఉనికిపై నిఘా పెట్టండి : సీఐ తిరుపతిరావు

విశాలాంధ్ర - మందస : మండలంలో అరాచక శక్తులపై నిఘా పెట్టాలని కాశీబుగ్గ రూరల్ పోలీస్ సర్కిల్ ఇన్స్ పెక్టర్ తిరుపతిరావు అన్నారు. బుధవారం మందస పోలీస్ స్టేషన్ ఆవరణలో మండల సచివాలయ మహిళ పోలీస్ లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మందస మండలంలో ఎటువంటి అరాచక శక్తులు ఉనికి ఉన్నట్లయినా వారు ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు అనుమానం వచ్చిన వెంటనే స్థానిక పోలీస్ ఎస్ఐకు గాని కాశీబుగ్గ రూరల్ సర్కిల్ ఇన్స్ పెక్టర్‌కు గాని సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. అలాగే మండలంలో అన్ని రకాల ప్రార్థన మందిరాలకు సరియైన రక్షణ ఏర్పాట్లు కల్పించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మందస ఎస్సై కే కృష్ణ ప్రసాద్ మరియు పోలీస్ సిబ్బంది మందస మండల మహిళా పోలీస్ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఎందరో విద్యార్థులను దాస్ మాస్టర్ తీర్చిదిద్దారు

విశాలాంధ్ర - హిరమండలం : ఎంతో మంది విద్యార్థిని విద్యార్థులకు 33 సంత్సరాలు ఉపాధ్యాయ వృత్తిలో అమర్ కుమార్ దాస్ తీర్చిదిద్దారని మండల విద్యాశాఖాధికారులు కిలారి రాంబాబు, పిగొల్ల వాడులు పేర్కొన్నారు. బుధవారం హిర మండలం ప్రాథమికోన్నత పాఠశాలలో పని చేసిన సాంఘిక శాస్త్రఉపాధ్యాయులు అమర్ కుమార్‌దాస్ పదవి విరమణ కార్యక్రమం ప్రధానో పాధ్యాయులు టి కేశవరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు, అధ్యాపకులు మాట్లాడుతూ అమర్ కుమార్‌దాస్ ఉపాధ్యాయ వృత్తి పట్ల చాలా గౌరవముతో అంకితభావంతో పనిచేసారని ఆయన విద్యార్థులకు మంచి క్రమశిక్షణ తో విద్యను నేర్పి ఎందరో విద్యార్థుల కు ఉన్నత ఉద్యోగాలు ల్లో స్థిర పడేటట్లు కృషి చేసారని కొనియాడారు. ఈ సందర్భంగా అమర్ కుమార్ దాస్ ఆయన భార్య కు విద్యార్థులు ఉపాధ్యాయులు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపాల్ ఎస్.కృష్ణవేణి, విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తెనిగిపెంటలో పారిశుధ్య కార్యక్రమం

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : సంతబొమ్మాళి మేజేర్ పంచాయతీ పరిధిలో గల తెనిగి పెంట గ్రామం లో పారిశుధ్య పనులు బుధవారము నిర్వహించారు. మురికి కాలువల్లో ఉన్న చెత్త చెదారం తొలగించారు. అలాగే కాలువలు శుభ్రం చేసి బ్లీచింగ్ వేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కళింగపట్నం లక్ష్మీ అప్పారావు, స్థానిక వార్డ్ సభ్యులు, వొంకల అప్పయ్య, మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు, సంతబొమ్మాళి పంచాయతీ కార్యదర్శి దుంపల శ్రీనివాసరావు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మహనీయుల స్ఫూర్తితో భవిష్యత్తుకు బాటలు

ప్రభుత్వ విప్ బెందాళం అశోక్

విశాలాంధ్ర - సోంపేట : చరిత్రలో మహ నీయుడుగా వెలుగొంది చిర స్థాయిగా కీర్తిప్రతిష్టలు పొందిన మహనీయుల స్ఫూర్తితో నేటి విద్యార్థులు వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని ప్రభుత్వ విప్, ఇచ్ఛాపురం ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ పేర్కొన్నారు. కంచిలి మండల కేంద్రంలో గల బిసి బాలుర వసతి గృహంలో పదో తరగతి విద్యార్థుల ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహాన్ని బుధవారం ఆవిష్కరించారు. పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. హాస్టల్ ప్రాంగణంలో శివాజీ మహరాజ్ విగ్రహం నెలకొల్పాలన్న ఆలోచన విద్యార్థులకు రావడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులు మంచి క్రమశిక్షణతో పట్టు దలగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తూ మౌలిక సదు పాయాలను కల్పిస్తుందని పేర్కొన్నారు. అటువంటి అవకాశాలను సద్వి నియోగం చేసుకోవాలని ఉన్నత విద్యాభ్యాసానికి కృషి చేసి మంచి ఫలితాలు సాధించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా బిసి వెల్ఫేర్ అధికారి వి.అనురాధ, అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ అధికారి జి.బాలముకుందరావు, వసతి గృహ అధికారి జి.రామారావు, ఎంఈఓ సప్పటి శివరాంప్రసాద్, టీడీపీ నేత జగదీష్ పట్నాయక్, మద్దిల కేశవరావు, జెడ్పీటీసీ ఇప్పిలి లోలాక్షి, స్థానిక సర్పంచ్, వసతి గృహ సిబ్బంది పాల్గొన్నారు.

సంగీత కళాకరుడికి ఘన సత్కారం

విశాలాంధ్ర - కవిటి : ఉత్కల్ దివాస్ ఉత్సవాల్లో భాగంగా ఎర్రగోవిందపుట్టుగ గ్రామంలో స్థానికి కన్యకాపరమేశ్వరి కళింగ వైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో కన్నుపుట్టుగ గ్రామానికి చెందిన సంగీత, చిత్ర కళారంగాల్లో విశేష సేవలందిస్తున్న ప్రముఖ కళాకారుడు హత్తి. లావణ్య కుమార్ను వైశ్య సంక్షేమ సంఘం అధ్యక్షులు ఈపరి జగన్నాధం,యువజన సంఘ అధ్యక్షులు చెన్నూరు రమేష్ దృశలువతో ఘనంగా సత్కరించారు. జ్ఞాపికను అందజేశారు. ఈ సంద ర్భంగా ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం సభ్యులు బి.సంతోష్,అనిల్ కుమార్, పి.ధర్మారావు, ఈపరి రమణమూర్తి, బి.చంద్రశేఖర్, సిహెచ్ రమేష్ కుమార్, వై. దాలయ్య తదితరులున్నారు.

దేవీ ఆశ్రమంలో వసంత పంచమి పూజలు

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : మండలంలోని కుంచాల కురమయ్యపేటలోని దేవీ ఆశ్రమంలో బుధవారం వసంత పంచమి పూజలు ఘనంగా జరిగాయి. పీఠాధిపతి తేజోమూర్తుల బాలభాస్కర శర్మ ఆధ్వర్యంలో రాజరాజేశ్వరిదేవికి ప్రత్యేకంగా అలంకరించి, 400 కిలోల కుంకు మతో పూజలు నిర్వహించారు. అనంతరం రాజశ్యామల హెూమం జరిగింది. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకన్నారు.

సుప్రీం తీర్పు ప్రకారం రెల్లి గ్రూప్‌లకు న్యాయం చేయాలి

భారీ ర్యాలీలో రెల్లి సంఘం అధ్యక్షులు బెవర రాము

విశాలాంధ్ర - నరసన్నపేట : సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం రెల్లి గ్రూపు కులాలకు న్యాయం చేయాలని నరసన్నపేట రెల్లి సంఘం అధ్యక్షులు, బెవర రాము అన్నారు. బుధవారం పట్టణంలో అంబేద్కర్ విగ్రహానికి మేజర్ పంచాయితీ సర్పంచ్, బురల్లి శంకరరావు, నరసన్నపేట రెల్లి సంఘం అధ్యక్షులు, బెవర రాము పూలమాలలు వేసి, శ్రీకాకుళంలో నిర్వహించిన ర్యాలీకి బయలుదేరి వెళ్ళారు. ఈ సంధర్భంగా సర్పంచ్, శంకరరావు, సంఘం అధ్యక్షులు, బెవర రాము మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన వర్గీకరణను తక్షణమే అపాలని, ఎస్సీ వర్గీకరణలో భాగంగా రెల్లి గ్రూప్ కులాలకు అన్యాయం జరుగుతుందన్నారు. సుప్రీం కోర్టు సూచనల ప్రకారం ఆర్థిక, సామాజిక, ఉద్యోగ, ఉపాధి వెనుకబాటు తనానికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. రెల్లి గ్రూప్ కులాలకు జిల్లా, జోన్‌ల వారీగా వర్గీకరణ చేయాలని, యూనిట్ల వారీగా వర్గీకరణ చేయరాదన్నారు. ఆర్టికల్-371(డి) అనుసరించి జిల్లా, జోన్‌ల వారీగా అన్ని రంగాల్లో అవకాశాలు కల్పించాలని తెలిపారు. అలా చేయని పక్షంలో గత 1999-2004సంవత్సరాల మధ్య మెడిసన్, ఇంజనీరింగ్ యూనివర్శిటీలకు ధరఖాస్తు చేసుకునేందుకు కూడా అవకాశాలు కోల్పోయారని, ప్రస్తుతం రిజర్వేషన్‌ను 11శాతం నుండి 17శాతం వరకూ పెంచాలని డిమాండ్ చేశారు. రెల్లి గ్రూప్ కులాల అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయించి, వారి జీవన ప్రమాణాలు మెరుగయ్యే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెల్లి కుల సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

రహదారి విస్తీరణకు మార్కింగ్

- 40 అడుగుల రోడ్డు విస్తీరణకు కొలతలు.
- రహదారి మార్గంలో ఉన్న ఇల్లు, షాపులు యాజమాన్యం గుండెల్లో గుబేలు

విశాలాంధ్ర - టెక్కలి : ప్రతీరోజు ఉదయం నుండి రాత్రి వరకు ఆ రహదారిలో రద్దీతో నిరంతరం ట్రాఫిక్ సమస్యలతో అనేక ఇబ్బందులు పడుతున్నారు. అలాంటి ఇబ్బందులు పడుతున్న రహదారికి ఇప్పుడు మోక్షం కలుగుతుంది. మండలంలోని స్థానిక టెక్కలి నుండి చింతలగార రహదారి విస్తీర్ణ కోసం అధికారులు చర్యలు చేపడుతున్నారు. ఈ మేరకు బుధవారం టెక్కలి మేజర్ పంచాయతీ అధికారుల పర్యవేక్షణలో స్థానిక అంబేద్కర్ కూడలి నుంచి తొలిసూరుపల్లి వరకు 40 అడుగుల రహదారి విస్తీర్ణకు గాను కొలతలు వేసి మార్కింగ్ చేశారు. రహదారి మార్గంలో ఉన్న ఇల్లు, దుకాణాలకు మార్కింగ్ చేయడంతో యాజమాన్యం గుండెల్లో గుబెలు మొదలైంది. ఈ రహదారితో మార్గంలో ఉన్న ఇల్లులు,దుకాణాలు చాలావరకు పోతాయని, స్థానికులు రోడ్లో పడాల్సిన పరిస్థితి నెలకొంటుందని ఆందోళన చెందుతున్నారు. ఈ మార్కింగ్ ప్రక్రియను పంచాయతీ అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు పరిశీలించారు.

షిరిడి సాయి పాదాలు తాకిన సూర్య కిరణాలు

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : సంతబొమ్మాళిలో వెలసిన శ్రీ షిరిడి సాయి బాబా పాదాలను సూర్య కిరణాలు తాకిన అరుదైన సంఘటన బుధవారం జరిగింది. అప్పటికి ఆలయం లో ఉన్న సాయి భక్తులు ఆ దృశ్యాన్ని చూసి భక్తితో పరవశించి పోయారు. సంతబొమ్మాళి బీసీ కాలనీ చెరువు గట్టు పై ఇటీవల నూతనంగా నిర్మించిన సద్గురు శ్రీ షిరిడి సాయి ఆలయం గత నెలలో ప్రతిష్ట మహెూత్సవం జరిగింది. కళ్ల ముందు ఈ సుందర దృశ్యం చుసిన కొంతమంది భక్తులు తమ సెల్ ఫోన్ లో బందించి సామాజిక మాధ్యమం లో పోస్ట్ చేశారు.

రాష్ట్ర స్థాయి ఈఎండీపీ పోటీలకు బ్రాహ్మణతర్లా ప్రాజెక్ట్ అన్వేషి

విశాలాంధ్ర - పలాస : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం నాడు జరిగిన వ్యవస్థాపక మనస్తత్వ అభివృద్ధి కార్యక్రమం (ఈఎండిపి) ఎక్జిబిషన్లో పలాస మండలం, బ్రాహ్మణ తర్లా - జిల్లా పరిషద్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పి. ప్రణీత్, ఎస్. కార్తీక్, కే.మోక్షజ్ఞ, ఏ.పూర్ణచందు, పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు కొయ్యల శ్రీనివాస రావు మార్గదర్శకత్వంలో రూపొందించిన అన్వేషి అనే ప్రాజెక్ట్ జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించి, రాష్ట్రస్థాయి ప్రదర్శనకు అర్హత సాధించాయి. శ్రీకాకుళం ఉప విద్యాధికారి ఆర్. విజయకుమారి, జిల్లా సైన్స్ అధికారి ఎన్. కుమారస్వామి, జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డు సెక్రటరీ జి.రాజేంద్ర ప్రసాద్, ఉద్యం స్టేట్ లీడ్ సుశాంత్, జిల్లా మేనేజర్ అనూష నుంచి బహుమతిని అందుకున్నారు. ఈ విద్యార్థులు, మార్గదర్శి ఉపాధ్యాయులు శ్రీనివాసరావుని ప్రధానో పాధ్యాయులు ఎస్వీ రమణా రావు, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

స్టేట్ రజక కార్పొరేషన్ డైరెక్టర్ గురజాపు రాము

విశాలాంధ్ర - రణస్థలం : శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో బీసీ కార్పొరేషన్ కార్యాలయంలో కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టినున్న ఆదరణ -3 పథకంపై బుధవారం సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా బీసీ కార్పొరేషన్ ఈడీ ఆర్ గడ్డెమ్మ మాట్లాడుతూ జిల్లాలో ఉన్నటువంటి వివిధ రకాల కులవృత్తిదారులకు ఆదరణ త్రీ పథం అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ప్రభుత్వం ఆదరణ త్రీ పథకం ద్వారా అందిస్తున్న సాంకేతికముతో కూడిన అదునాతన టెక్నాలజీ తో కూడిన పరికరాలను అందించి ఆయా వృత్తిదారులకు ఆర్థిక అభివృద్ధి చెందాలని కోరారు. ఎవి పరికరాలు ఎక్కువగా ఉపయోగపడతాయో ఆ పరికరాలను గుర్తించాలని ఆయా కుల సంఘ నాయకులకు కోరారు. అలాగే రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ గురజాపు రాము మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంతోనే అన్ని రకాల కుల వృత్తులు అభివృద్ధి సాధ్యమని తెలిపారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో వృత్తిదారులు సరైన ఆదరణ లేక జీవనోపాధికి దొరకక నానా అవస్థలు పడ్డారని ఆయన ఆరోపించారు. ప్రభుత్వం సంక్షేమం అభివృద్ధి రెండు రెండు విధాలుగా దూసుకుపోతుందని తెలిపారు వివిధ రకాల కులవృత్తిదారులంతా ఆదరణ త్రీ పథకం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే రాష్ట్రముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయమని డైరెక్టర్ రాము అన్నారు. ఈ కార్యక్రమం లో ఏ ఈ ఓ గోపి తోపాటు జిల్లాలో ఉన్న వివిధ కుల సంఘాల నాయకులు రజక యాదవ, నాయి బ్రాహ్మణ, కమ్మర, కుమ్మర, వడ్రంగి, మేదర, విశ్వబ్రాహ్మణ తదితర కుల సంఘాల నాయకులు ధర్మవరపు శంకరరావు, సోపేటి రామారావు, దామర్ సింగ్, మహాలక్ష్మమ, కోస్తూ పాపారావు, మల్లేశ్వరరావు, ఏ లక్ష్మణరావు యాదవ్ సంఘం నాయకులు పెసల జగన్నాథం, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆయా కుల సంఘాల నాయకులు కావలసిన పరికరాలను సూచించి వినతి పత్రాన్ని ఈడి గడ్డెమ్మకు అందజేశారు.

విశాలాంధ్ర
పేజి : 2
శ్రీకాకుళం
గురువారం 3, ఏప్రిల్, 2025

ప్రాజెక్టులు పూర్తి చేసి రైతాంగాన్ని అదుకోండి : ప్రభుత్వ విప్ అశోక్‌కు రైతుల వినతి

విశాలాంధ్ర - కవిటి : ఇచ్ఛాపురం నియోజక వర్గంలోని నీటి ప్రాజెక్టులు పూర్తి చేసి రైతాంగాన్ని అదుకోవాలని కోరుతూ బీసీ వెల్ఫేర్ అసోషియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీన ఢిల్లీరావు, బీసీ సెల్ రాష్ట్ర లీగల్ సెల్ అడ్వైజర్ చౌదరి లక్ష్మణరావు రామయ్యపుట్టుగ లోని ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్ క్యాంపు కార్యాలయంలో ఆయనకు కలసి వినతిని అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పైడిగాం ప్రాజెక్ట్ నిర్మాణం 1963-65 జరిగిందని నాటి నుండి చిన్న చిన్న మరమ్మత్తులు చేపడుతున్నారని, 2018 తిత్లీ తుఫాన్లో ముఖ్యమైన నిర్మాణం కొట్టుకుపోయిందని, రైతుల పోరాటంతో నాటి కలెక్టర్ నివాస్ నిధులిచ్చి తాత్కాలిక నిర్మాణం చేపట్టారని అన్నారు. ఈ పైడిగాం క్రింద అధికారికంగా 5 వేలు, అనధికారికంగా 10 వేలు ఎకరములు సాగు అవుతోందని, పైడిగాంకు 16 కి.మీ ప్రధాన కాలువ వుందని, దీనిలో వున్న సైఫూన్స్ పాడై వచ్చిన నీరు ఏటి ద్వారా సముద్రంలోకి పోతోందని,దానిని పూర్తి స్థాయిలో నిర్మాణాలు చేపట్టాలని కోరారు. ప్రధానంగా 2,2 చీకటి గెడ్డ సైఫూన్ , 9,4 శారదాపురం సైఫూన్ , 13,2 తెలుకుల గెడ్డ సైఫూన్ , 16,1 బూరగాం సైఫూన్ , 6,2 కి.మీ. నుండి 8,2 కి.మీ. వరకు పీతకారి మట్టి వలన అది జారి కాలువ పూడుకుపోతోందని, 6,2 నుండి 8,2 వరకు లైనింగ్ వేయాల్సి ఉందిని, 7,5 హెడ్ షటర్స్ బ్రాంచి ఛానల్ సట్టర్స్ కొత్తవి వేయాలని, 3,4 బ్రాంచి ఛానల్ (బుసాభద్ర) లైనింగ్ చేయించాలని, హంసమర దగ్గర మినీ రిజర్వాయర్ నిర్మించాలని, ఆనకట్ట 3,2 కి.మీ. దగ్గరకు మార్చాలని,వీటిని చేయకపోతే సివారు గ్రామాలైన నారాయణపురం, గోకర్ణపురం, జలంత్రకోట, బూరగాం,సోంపేట, పలాసపురం,జింకిభద్ర,బెంకిలి గ్రామాలకు నీరందక 2022-23 అన్నావృష్టి నెలకొన్నట్లుగా మళ్ళీ అదే పరిస్థితి పునరావృతం అవుతుందని తెలిపారు. గంగా సాగరం, ముకుంద సాగరం ,పద్మనాభ సాగరం, గోవింద సాగరం, సుంకులి సాగరం,లొద్ద లుద్ది రిజర్వాయర్,హనుమంతు సాగరం తదితర సాగరములు నాటి రాజులు త్రవ్వించినవని, వీటిని మరమ్మత్తులు చేసినట్లయితే ఇచ్ఛాపురం నియోజక వర్గం సస్యశ్యామలం అవుతుందని అన్నారు. వీటికి తోడు బహుదానదిపై 3 ఎత్తిపోతల పథకాలు మహేంద్రతనయ నదిపై బారువ గ్రోయన్, పొత్తంగి గ్రోయన్ మొదలగు వాటిని మరమ్మత్తులు చేయాలని 2019 సంవత్సరం నుండి జిల్లా కలెక్టర్ వారిని దపదఫాలుగా కలసి విన్నవించుకున్న తరువాత ప్రతిపాదనలు మరియు అంచనాల వరకు వచ్చి నిర్మాణాలు ఆగాయని తెలిపారు. కావున వీటన్నిటిపై దృష్టి సారించి త్వరితగతిన పనులు జరిగేటట్లు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వెళ్ళి ఇచ్ఛాపురం నియోజక వర్గాన్ని సస్యశ్యామలం చేసినట్లయితే వలసలను నివారించిన వారవుతారని అన్నారు. దీనిపై ప్రభుత్వ విప్ మాట్లాడుతూ... సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీ.సీ వెల్ఫేర్ అసోషియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీన ఢిల్లీరావు, బీసీ సెల్ రాష్ట్ర లీగల్ సెల్ అడ్వైజర్ చౌదరి లక్ష్మణరావు, బీ.సీ సంఘం సభ్యులు గేదెల దేవరాజు, ఇరోతు శ్రీనివాస్, గుండ కృష్ణమూర్తి, తెప్పల నారాయణస్వామి,గార కృష్ణమూర్తి, దూగాన రామూర్తి,సి. హెచ్ నీలయ్య తదితరులు పాల్గొన్నారు.

సోంపేట రైల్వే స్టేషన్ పరిధిలో గుర్తు తెలియని మృతదేహం

విశాలాంధ్ర - కంచిలి : సోంపేట రైల్వే స్టేషన్ పరిధిలో ట్రాక్ నెంబర్ 3 మీద సుమారు వేకువజామున 3.30 నిమషాల కాలం లో రైల్వే యార్డ్ వద్ద గుర్తు తెలియని మృతదేహం గుర్తించినట్టుగా పలాస జిఆర్పీ పోలీసులు తెలిపారు చనిపోయిన ఆమె వయస్సు సుమారుగా 40 నుండి 45 సంవత్సరాల మధ్య ఉన్నట్టుగా గుర్తించారు అలానే ఆమె గులాబి మరియు పసుపు రంగు చుడీదార్ ధరించారు అలనే నీలిరంగు ఫాంట్ ధరించింది అలానే ఆమె వివరాలు తెలిసినట్టు అయితే జిఆర్పి కానిస్టేబుల్ డి హరినాథ్ కి తెలియజేవాల్సింది గా చెప్పారు.

పశువులకు పక్షులకు సమస్త జీవకోటికి జీవనాధారం నీరు

శాసన సభ్యులు బగ్గు

విశాలాంధ్ర - పోలాకి : పశువులు పక్షులు సమస్త జీవకోటికి జీవనాధారం నీరు అని నరసన్నపేట శాసన సభ్యులు బగ్గు రమణమూర్తి అన్నారు. మండలంలో మబగాం గ్రామంలో వేసవికాలం నీటి ఎద్దడి నుండి కాపాడేందుకు నీటి తొట్టెలు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే మూడు నెలలు నీటి ఎద్దడి ఎండలు తీవ్రంగా ఉంటాయి కాబట్టి వాటిని ఎదుర్కొనేందుకు పశువులు పక్షులు సమస్త జీవకోటి జీవనాధారమైన నీటిని ఏర్పాటు చేసేందుకు గుంతలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో కూడా నీటి సమస్యలు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవికుమార్ స్థానిక నాయకులు, కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

చర్చిలపై రాతలు రాసిన వారిని పట్టుకున్నపోలీసులు

విశాలాంధ్ర - శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : శ్రీకాకుళం టౌన్ హాల్ రోడ్లో ఉన్న ఆర్.సీ.ఎం సెయింట్ థామస్ చర్చి లోపల చర్చి కాంపౌండ్ గోడపై అదేవిధముగా చిన్న బజార్ రోడ్, తెలుగు బాప్టిస్టు చర్చ్ లోపల మరియు చర్చి కాంపౌండ్ గోడపై "జై శ్రీరామ్" అని రాసిన వారిపై వచ్చిన ఫిర్యాదులపై దర్యాప్తు జరిపి, నేరమునకు పాల్పడిన వారిని గుర్తించి, పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టు కాబడిన ముద్దాయిలు శ్రీకాకుళం నగరం గూనపాలేం కు చెందిన మేదరవీధికి చెందిన నర్రు దుర్గాప్రసాద్, గ్రంధి సోమశేఖర్ ఈ రాతలకు పాల్పడినట్లు పోలీసులు వెల్లడించారు. పై కేసు నందు ముద్దాయిలను అదుపులోనికి తీసుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించి కేసు చేదించడంలో డీఎస్పీ సి.హెచ్. వివేకానంద మరియు శ్రీకాకుళం రూరల్ ఇన్స్పెక్టర్ కె.పైడపు నాయుడు, పర్యవేక్షణలో ప్రతిభా కనబరిచిన, సబ్ ఇన్సపెక్టర్స్, శ్రీకాకుళం 1 .వ పట్టణ పోలీస్ స్టేషన్, గార పోలీస్ స్టేషన్, శ్రీకాకుళం హెూమ్ గార్డ్ నరేష్ మరియు సిబ్బంది లను జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. మత సామరస్యానికి భంగం కలిగించేలా, ప్రజల మనోభావాలు దెబ్బ తినే విధముగా ఇతర మతాల మనోభావాలు కించపరిచేలా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కుల, మత, రాజకీయ వర్గాల మధ్య మత విద్వేషాలు రగిల్చేలా, మతపరమైన, అవాస్తవాలు ప్రచారం చేస్తూ జిల్లాలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా సామాజిక మాధ్యమాలలో / సోషల్ మీడియా లో పోస్టులను ఎవరైనా పెట్టినట్లు గుర్తిస్తే, వారిపై కేసులు నమోదు చేసి, కఠిన శిక్షలు అమలు చేయడం జరుగుతుందన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన ఎమ్మెల్యే ఎన్ఈఆర్

విశాలాంధ్ర - రణస్థలం : నియోజకవర్గంలో ఉన్న సాగునీటి ప్రాజెక్టు కాలువ నిర్మాణం పనులు పూర్తి చేసి రైతులను ఆదుకోవాలని కోరడానికి నియోజకవర్గం కూటమి నాయకులను తీసుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని ఆయన కార్యాలయంలో కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుదు శభాష్ ఈశ్వరరావు.. నీ పని తీరుతో నాయకులను, ప్రజలను ఆకట్టుకుంటున్నావు అంటూ నియోజకవర్గ నాయకుల సమక్షంలో ఎమ్మెల్యే ఎన్ఈఆర్ ని ప్రత్యేకంగా అభినందించడం తో పాటు ప్రతీ విషయాన్నీ కూలంకుషంగా విని ఎచ్చెర్ల నియోజకవర్గం అభివృద్ధి కి ప్రత్యేక శ్రద్ధ వహిస్తానని స్పష్టమైన హామీ ఇచ్చారు..
ఆద్యంతం చిరునవ్వులు స్పందించారని ఎన్ ఈ ఆర్ తెలిపారు. త్వరలోనే ఎచ్చెర్ల నియోజకవర్గం పర్యటన కు వస్తానని పేర్కొన్నారు.

జిల్లా అభివృద్ధికి వేగం పెంచాలి : కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం : జిల్లాలో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన ఈ మేరకు సూచనలు చేశారు. రెవెన్యూ, గ్రామ సచివాలయాలు, నీటి యాజమాన్య సంస్థ, గృహ నిర్మాణం, పారిశుధ్యం, అంగన్‌వాడీ కేంద్రాల పనితీరు వంటి అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పల్లె పండుగ పనులను త్వరితగతిన పూర్తి చేయడంతో పాటు ఉపాధి హామీ పథకంలో పని దినాలను పెంచాలన్నారు. గృహ నిర్మాణాలను వేగంగా పూర్తి చేసేందుకు సంబంధిత అధికారులు ప్రణాళికాబద్ధంగా పని చేయాలని సూచించారు. పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, చెత్త నుండి సంపద నిర్మాణ పనులను సమర్థవంతంగా అమలు చేయాలని, అలాగే స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర లక్ష్యాల సాధనకు కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. కాలానుగుణ వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని, ప్రజల నుండి వచ్చే పిజిఆర్ఎస్ ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని సూచించారు. ఈ సమావేశానికి ప్రత్యేక ఉప కలెక్టర్ పద్మావతి, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వరరావు, జడ్పీ సీఈఓ శ్రీధర్ రాజా, సీపీవో ప్రసన్నలక్ష్మి, డిపీవో భారతి సౌజన్య, వ్యవసాయ అధికారి కోరాడ త్రినాధ స్వామి, ఐసిడిఎస్ పీడి బి.శాంతి శ్రీ, డ్వామా పీడీ సుధాకర్, హౌసింగ్ పీడీ నగేష్ తదితర జిల్లా, మండల స్థాయి అధికారులు హాజరయ్యారు.

సరిహద్దు సమస్యలపై 4న విచారణ

విశాలాంధ్ర - సోంపేట : సోంపేట, మందస మండలాల సరిహద్దు గ్రామాలైన బుషాబద్ర, పొత్తంగి పంచాయతీల్లో నెలకొన్న వివాదాలు, సమస్యలపై సోంపేట, మందస మండలాల అధికారుల సమక్షంలో ఈ నెల 4న మధ్యాహ్నం 3 గంటలకు బుషాభద్ర గ్రామంలో ప్రత్యేక విచారణ నిర్వహిస్తున్నట్లు సోంపేట తహశీల్దార్ బి.అప్పలస్వామి తెలిపారు. ఈ మేరకు మందస మండల తహశీల్దార్‌తో పాటు సిబ్బంది, మండల పరిషత్ అధికారులు సిబ్బంది హాజరు కావాలని కోరారు. ఎంతో కాలంగా ఇక్కడ నెలకొన్న సరిహద్దు సమస్యలపై స్థానికులు ఆయా అధికారులకు అనేకమార్లు వినతిపత్రాలు అందించినా అవన్నీ బుట్టదాఖలైన సంగతి తెల్సిందే. గత నెలలో జలంత్ర పొత్తంగి గ్రామాలకు చెందిన సాలిన నరసింహులు ఎల్.గోవిందరాజులు కలిసి ప్రభుత్వ విప్, ఇచ్ఛాపురం ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్‌ను కలిసి పరిస్థితిని వివరించారు. అందుకు సంబంధించిన డాక్యుమెంట్లును ఆధారాలను అందజేశారు. సమస్యను తెలుసుకున్న ఎమ్మెల్యే అశోక్ మార్చి 7న సోంపేట తహశీల్దార్‌కు లేఖ రాసి సమస్య పరిష్కారానికి సోంపేట, మందస మండలాలకు చెందిన అధికారులు సంయుక్తంగా విచారణ జరిపి పరిస్థితిని సరి చేయాలని సమస్యను సానుకూలంగా పరిష్కరించాలని కోరారు. దీనిపై సోంపేట తహశీల్దార్ అప్పలస్వామి మందస అధికారులకు సంయుక్త విచారణకు హాజరు కావాలని కోరారు.

ఆధార్ ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు..విశాలాంధ్ర కథానికి స్పందన

విశాలాంధ్ర - సోంపేట : విశాలాంధ్ర పత్రికలో బుధవారం ప్రచురితమైన ఆధార్ కోసం అష్టకష్టాలు కథనానికి ఎంపీడీఓ ఈశ్వరమ్మ, ఇన్‌చార్జ్ ఈఓపీఆర్‌డి ఎం.శాంతకుమారి స్పందించారు. ఏప్రిల్ నెలలో మండలంలో ఆధార్ శిబిరాలను ఏర్పాటు చేసేందుకు షెడ్యూల్‌ను ప్రకటించారు. ఈ మేరకు ఏప్రిల్ 3న పాలవలస, మామిడిపల్లి 2, సోంపేట 1, కర్తలిపాలెం, మామిడిపల్లి, సిరిమామిడి, బెంకిలి గ్రామాల్లోను, 4న పాలవలస, మామిడిపల్లి, సోంపేట, మాకన్నపురం, ఉప్పలాం, పలాసపురం గ్రామాల్లోను ప్రత్యేక శిబిరాలు నిర్వహించేందుకు షెడ్యూల్ విడుదల చేశారు. 8న పాలవలస, మామిడిపల్లి, సోంపేట, సుంకిడి, బారువ, గొల్లగండి గ్రామాల్లో ఆధార్ శిబిరాలు నిర్వహించనున్నారు. 9న పాలవలస, మామిడిపల్లి, సోంపేట, బిఆర్‌సిపురం, బారువ, ఇసకలపాలెం గ్రామాల్లోను శిబిరాలు నిర్వహించనున్నారు. 10న పాలవలస, మామిడిపల్లి, సోంపేట, పాత్రఖండ, తాళ్లభద్ర, ఇసకలపాలెం గ్రామాల్లోను, 11న పాలవలస, మామిడిపల్లి, సోంపేట గ్రామాల్లోను, అలాగే ఎంజీపురం, మామిడిపల్లి, సోంపేట గ్రామాల్లోను శిబిరాలు ప్రత్యేకంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయా తేదీల్లో ప్రకటించిన గ్రామాల్లో ప్రజలు ఆధార్ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు.

అవగాహనతోనే ఆటిజం దూరం

విశాలాంధ్ర - కవిటి : ఆటిజంతో బాధపడుతున్న పిల్లలను సమాజం పట్ల వ్యవహరించాల్సిన తీరుపై అవగాహన కల్పించడం వలన వారిలో మార్పు వచ్చి మామూలు పిల్లలుగా మారుతారని ప్రధానోపాధ్యాయిని వరలక్ష్మీ అన్నారు.ఈ మేరకు బుధవారం ఆటిజం అవగాహన దినోత్సవం సందర్భంగా భవిత కేంద్రంలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆటిజంతో బాధపడుతున్న పిల్లల పట్ల ప్రేమ, దయ చూపి మారిని మార్చాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.

పరిశుభ్రతతోనే ఆరోగ్యం

ఈఓపీఆర్డీ శివాజీ పాణిగ్రాహి

విశాలాంధ్ర - కవిటి : పరిసరాల పరిశుభ్రత తోనే ఆరోగ్యం నెలకుంటుందని ఈఓపిఆర్డి శివాజీ పాణిగ్రాహి గ్రామస్తులకు పిలుపునిచ్చారు. ఈ మేరకు బోరివంక, బల్లిపుట్టుగ గ్రామాల్లో స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం చేపట్టారు. అనంతరం గ్రామంలో ఇంటింటికి వెళ్లి స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం పై అవగాహన కలిగించారు. గ్రామస్తులచే ప్రతిజ్ఞ చేయించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకో వాలని చెత్త చెదారాన్ని సేకరించి చెత్తతో సంపద కేంద్రాలకు తరలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బెజ్జిపుట్టుగ, బల్లి పుట్టుగ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఎన్. గుణవతి,శ్రీనివాస్, సచివాలయ సిబ్బంది, ఎంఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది, అంగన్వాడి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్‌లో పరీక్షలపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర - కంచిలి : కంచిలి మండలంలో ఎంఎస్‌పల్లి మోడల్ స్కూల్‌లో 6వ తరగతి ప్రవేశ పరీక్ష కోసం అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సదస్సుకి 230 మంది విద్యార్థి విద్యార్నులు హాజరయ్యారు. వాళ్ళకి ఆరు బ్యాచులు గా విడదీసి 230 మంది విద్యార్థులకు ఒమర్ షీట్ పై మోడల్ ఎగ్జామ్ నిర్వహించారు అలానే మోడల్ స్కూల్ లో ఉండే సదుపాయాలు విద్య కోసం అవగాహన కల్పించారు .విద్యార్థుల తల్లిదండ్రులు సుమారు 100 మంది హాజరయ్యారు ఈ కార్యక్రమం ఏంఈఓ 2 చిట్టిబాబు ప్రిన్సిపాల్ శివప్రసాద్ అలానే స్టాఫ్ ఆధ్వర్యం లో నిర్వహించారు.

స్వయం ఉపాధి శిక్షణలో ప్రవేశాలు

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : ఎచ్చెర్లలోని యూని యన్ బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థలోఈ నెల 11వ తేదీన పలు కోర్సుల్లో శిక్షణా తరగ తులను ప్రారంభిస్తున్నట్టు సంస్థ డైరెక్టర్ కల్లూరి శ్రీనివాస రావు తెలిపారు. టైలరింగ్, కంప్యూటర్ అకౌంటెన్సీ కోర్సుల్లో 19-40 ఏళ్ల లోపు వయసు గల మహిళలు చేరేందుకు అర్హులని చెప్పారు. 30 రోజుల పాటు నిర్వహించే ఈ శిక్షణా కాలంలో ఉచిత భోజన, వసతి సౌకర్యం కల్పిస్తామన్నారు. ఆసక్తి గల మహి ళలు మరింత సమాచారం కోసం ఫోన్ నెంబర్లు 95534 10809, 79933 40407కు సంప్రదించాలన్నారు.

విద్యతో పాటు అన్ని రంగాలలో రాణించడం అలవర్చుకోవాలి

విద్యాశాఖాధికారి దేవేందర్ రావు

విశాలాంధ్ర - మెళియాపుట్టి : నేటి సమాజంలో విద్యార్థులు విద్యతో పాటు ఆటపాటలు, సాంస్కృతిక తదితర అన్ని రంగాలలో రాణించేలా ఇప్పటినుండి వారికి ఆ రకమైన శిక్షణ ఇచ్చి తీర్చిదిద్ద వలసిన అవసరం ఎంతైనా ఉందని మండల విద్యాశాఖ అధికారి ఎస్ దేవేందర్ రావు అన్నారు. మండలంలో గల చాపరలో నున్న యూనివర్సియల్ పాఠశాలలో కరస్పాండెంట్ కలమట చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పబ్లిక్ స్పీకింగ్, ఇంగ్లీష్ ఎక్స్ పో అండ్ కంప్యూటర్ సైన్స్ టాలెంట్ షో కార్యక్రమాన్ని బుధవారం నాడు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో విద్యతో పాటు భగవద్గీత, క్రీడలు, సైన్స్ అండ్ టెక్నాలజీ, భారతీయ సంస్కృతి, తదితర అన్ని రంగాలలో విద్యార్థులు ముందుకు సాగేలా ఉపాధ్యాయులు ఆ రకంగా కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇటీవల కాలంలో రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన కార్యక్రమంలో వివిధ పథకాలను సైతం యూనివర్సియల్ పాఠశాల విద్యార్థులు సాధించి గుర్తింపు సాధించడం ఆనందదాయమని పాలు అంశాలపై మాట్లాడారు. అంతకు ముందు విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులను పరిశీలించి అభినందించారు. ఈ ప్రదర్శనలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు ఇంగ్లీష్ అండ్ కంప్యూటర్ సైన్స్ ప్రాజెక్టులు ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా రోబో తదితర వివిధ ప్రాజెక్టులు చూపరులని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎంఈఓ తోపాటు ఎస్‌కేకే జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎస్. దయానంద్, పాఠశాల కరస్పాండెంట్ చంద్రశేఖర్, పాఠశాల సిబ్బంది, గోవింద్ బాబు, విద్యార్థినీ విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆటిజం పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : వయసుకు తగ్గట్టు మానసిక ఎదుగుదలలేని ఆటిజం పిల్లలపట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మండల విద్యాశాఖాధికారి ఎల్వి ప్రతాప్ అన్నారు. స్థానిక భవిత కేంద్రంలో బుధవారం ప్రపంచ ఆటిజం దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఈఓ మాట్లాడుతూ ఈ ఆటిజం అనేది బాల్యంలోనే ప్రారంభమయ్యే జీవితకాల నాడీ సంబంధిత రుగ్మత (న్యూరోలాజికల్ డిజార్డర్) అన్నారు. అకస్మాత్తుగా కోపం, భయం, ఎవరితోనూ కలవకపోవడం, ప్రమాదాలను లెక్కచేయని స్థితి, తదితర లక్షణాలుతో ఉంటున్న ఇలాంటి పిల్లల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని, వారికి తగిన చికిత్సలు అందించాలన్నారు. ప్రభుత్వం భవిత కేంద్రాలు ద్వారా ఆటిజం, దివ్యాంగ పిల్లలకు ఫిజియోథెరపీ చికిత్సలు, ఇతర సేవలతో పాటు విద్యను అందిస్తుందని తెలిపారు. అనంతరం ఆటిజంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు దుర్గారావు, సహిత ఉపాధ్యాయులు ఏ.దేవమణి, కె.శరత్ చంద్రిక, ఫిజియోథెరపిస్టు డాక్టర్ జి.కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి : ఎమ్మెల్యే గౌతు శిరీష

విశాలాంధ్ర - పలాస : పలాస నియోజకవర్గం పరిధిలో ఉన్న ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. బుధవారం పలాస ఎమ్మెల్యే కార్యాలయంలో మున్సిపాలిటీ పరిధికి సంబంధించి నిర్వహించిన ప్రజా దర్బార్ కు వచ్చిన 62 వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ కు పట్టిపీడిస్తున్న తాగునీటి సమస్య ఈ వేసవిలో పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే తాగునీరు సరఫరా కోసం ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వచ్చాయని, పలు ప్రాంతాలలో పనులు కూడా జరుగుతున్నాయన్నారు. మరోవైపు ఎంపీ నిధులతో పవర్ బోర్లు నిర్మాణం చేపట్టి తాగునీటి సరఫరా చేసేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. పలు వార్డుల్లో ముమ్మరంగా సిసి రోడ్లు మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. మున్సిపాలిటీలో ఎవరికి ఎటువంటి సమస్య వచ్చిన నేరుగా నా దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిష్కారం చేయడం జరుగుతుందన్నారు. జటిలమైన సమస్యలు ఉంటే అధికారంతో కలిసి తానే పరిశీలించి ఏ విధంగా పరిష్కారం చేయాలో అధికారులు, కూటమి నాయకుల సలహాలతో పరిష్కారం చేస్తామని చెప్పారు. ప్రజా దర్బార్‌కు 62 దరఖాస్తులు వచ్చాయని వాటిని పరిష్కార దిశగా పనులు ప్రారంభిస్తామన్నారు.

హెచ్‌సీసీబీ ఆధ్వర్యంలో శ్రీకాకుళంలో సామాజిక కార్యక్రమాలు

విశాలాంధ్ర - శ్రీకాకుళం : ప్రముఖ ఎఫ్ఎంసీజీ కంపెనీలలో ఒకటైన హిందూస్తాన్ కోకా కోలా బేవరేజెస్ (హెచ్‌సీసీబీ) తన సీఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా శ్రీకాకుళం జిల్లాలోని పలుచోట్ల నీటి వడపోత యూనిట్లు (ఆర్‌ఓ ప్లాంట్), సోలార్ వీధి దీపాలు, నైపుణ్యాభివృద్ధి కార్య క్రమాలతో కమ్యూనిటీ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టింది. పలాస అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గౌతు శిరీష పాల్గొన్నారు. శ్రీకాకుళం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే గోండు శంకర్ రావు పాల్గొన్నారు. హెచ్‌సిసిబి చీఫ్ పబ్లిక్ అఫైర్స్, కమ్యూనికేషన్స్, సస్టైనబిలిటీ ఆఫీసర్ హిమాన్షు ప్రియదర్శి మాట్లాడుతూ తాము చేపట్టిన కార్యక్రమాల్లో నీటి వడపోత యూనిట్ల ఏర్పాటు, సోలార్ వీధి దీపాలను ఏర్పాటు చేయడం, నీటి సదుపాయం, పారిశుధ్యం పరిశుభ్రత (వాష్) కార్యక్రమాలు యువతకు అమ్మకాలు, మార్కెటింగ్ శిక్షణ అందించటం ఉన్నాయన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బ్రాహ్మణతర్లా, యెర్రముక్కం జెడ్ పిహెచ్ఎస్ పాఠశాల, ఇసకలపాలెం జెడ్ పిహెచ్ఎస్ పాఠశాల, అరసవల్లి ప్రభుత్వ బాలికల జూనియర్ డిగ్రీ కళాశాల, గోవింద పురం జెడ్ పిహెచ్ఎస్ పాఠశాల, బాలికల డిగ్రీ కళాశాల, అరసవల్లి వల్లి ఆలయం, శ్రీకాకుళం, వోమరవల్లి జిల్లా విద్య శిక్షణ (డైట్) కళాశాల, నదుమూరు జెడ్ పిహెచ్ఎస్ పాఠశాల, సంత బొమ్మాలి ఉన్నత పాఠశాల మరియు నరసన్నపేట జెడ్ పిహెచ్ఎస్ పాఠశాలలతో పాటు బలగలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో మరో రెండు నీటి వడపోత యూనిట్లను ఏర్పాటు చేసామన్నారు. బేతలపురం, కొత్తరేవు, కుందువానిపేటలో 60 సౌరశక్తితో నడిచే వీధి దీపాలను ఏర్పాటు చేశామన్నారు.

వ్యాసరచన పోటీలో ఐతమ్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - టెక్కలి : విజిలెన్స్ అవేర్నెస్ వీక్ సందర్భంగా పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ సంస్థ కల్చర్ ఆఫ్ ఇంటిగ్రిటీ ఫర్ నేషన్స్ ప్రోస్పెరిటీ అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలో టెక్కలి ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజినీరింగ్ కళాశాల బిటెక్ ఈఈఈ కోర్సులో రెండో ఏడాది చదువుతున్న కె.వినోదిని, పి.పవిత్ర, జె.ప్రకాష్, జె.తరుణ్ లు అత్యంత ప్రతిభ కనపరచి నగదు బహుమతిని సాధించారని కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వివి.నాగేశ్వరరావు బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు విద్యార్థులను ఆయన అభినందించారు. మరిన్ని పోటీల్లో పాల్గొని ప్రతిభ కనపరచాలని డైరెక్టర్ ఆకాం క్షించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీనివాస రావు, హెచ్ ఒడి డాక్టర్ డి.విజయ కుమార్, ఎపిఎస్ఎస్‌ఓసి స్పోక్ డాక్టర్ బి.రామారావు, ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్లుగా వ్యవహరించిన అసిస్టెంట్ ప్రొఫెసరర్లు అశోక్ గంగలు కె.కనకరాజులు డైరెక్టర్ ప్రొఫెసర్ వివి. నాగేశ్వరరావుతో పాటు అభినందించిన వారిలో ఉన్నారు.

ఎమ్మెల్సీ నాగబాబును కలిసిన పేట ఇంఛార్జ్ ప్రవీణ్‌కుమార్

విశాలాంధ్ర - నరసన్నపేట : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాశన మండలి సభ్యునిగా ప్రమాణ స్వీకారం చేసిన కొణిదెల నాగబాబును బుధవారం నరసన్నపేట జనసేన పార్టీ ఇంఛార్జ్, బలగ ప్రవీణ్‌కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సంధర్భంగా నాగబాబుకు ప్రవీణ్ కుమార్ శుభాకాంక్షలు తెలియచేశారు. అనంతరం నాగబాబు నరసన్నపేట నియోజకవర్గ పరిస్థితిని అడిగి తెలుసుకున్నారని ప్రవీణ్‌కుమార్ తెలిపారు. అలాగే టిడ్కో ఛైర్మన్, వేములపాటి అజయ్‌కుమార్‌ను, పంచాయితీ కమీషనర్, కృష్ణ తేజను మర్యాదపూర్వకంగా కలిశారు.

పాస్టర్ ప్రవీణ్ పగడాల మరణం అత్యంత బాధాకరం



విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : ఉభయ తెలుగు రాష్ట్రాలలో క్రైస్తవ ప్రబోధకుడుగా సుపరిచితుడైన పాస్టర్ ప్రవీణ్ పగడాల మరణం అత్యంత బాధాకరమని శ్రీకాకుళం జిల్లా ఫాస్టర్ అండ్ లీడర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రెవ. పి. కృపానందం ఆవేదన వ్యక్తం చేశారు. నగరంలోని తెలుగు బాపిస్టు చర్చిలో పాస్టర్ ప్రవీణ్ పగడాల సంతాప సభ డీవీడీవీ కుమార్ మైనార్టీ రాష్ట్ర సెక్రెటరీ (బోసుబాబు) అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సభలో బిషప్ సుందర్‌సింగ్ వ్యాక్యంను అందించారు. జిల్లా అధ్యక్షులు కృపానందం ఆదరణకరమైన మాటలు తెలిపారు. జిల్లా కన్వీనర రెవ ఎంవి జోషఫ్ కార్యక్రమం కొనసాగించారు. తెలుగు బాపిస్టు చర్చి కాపరి, రెడెన్ ఆర్ అశోక్ కుమార్ గారు మరియు ట్రినిటీ బాప్టిస్ట్ చర్చ్ కాపరి గారైన అధికారి జాకబ్, జాన్ డేవిడ్, రెవ ఎస్ యోకోబు, స్థానిక సంఘ సభ్యులు సహాయసహకారాలు అందించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి 300 మంది దైవజనులు పాల్గొని ప్రవీణ్ మృతికి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రవీణ్ రోడ్డు ప్రమాదంలో చనిపోలేదని, ఆయన మరణం వెనుక కుట్ర కోణం దాగి ఉందని పేర్కొన్నారు. పలు ఆరోపణలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో పోలీసులు అనుమానాస్పద మృతిగా ఈ కేసు నమోదు చేసి వాస్తవాలను వెలికితీయాలన్నారు. ప్రవీణ్ హత్యకు గురై వుంటే దోషులు ఎంతటి వారైనా వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలన్నారు. క్రైస్తవ సమాజంలో పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి తీరని లోటని ఒక ధ్రువతార రాలిపోయిందన్నారు. నెల రోజుల క్రిందట పాస్టర్ ప్రవీణ్ పగడాల సోషల్ మీడియాలో మాట్లాడుతూ మతోన్మాదులతో తనకు ప్రాణహాని ఉందని తెలియజేశారని అయినప్పటికీ ప్రభుత్వ ఆయనకు రక్షణ కల్పించలేదని విమర్శించారు. ఆయన చనిపోయిన నుండి పోస్టుమార్టం సమయం వరకు పూర్తి పరిణామాలు చూస్తుంటే అనుమానంగా వుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు క్రైస్తవులపై జరుగుతున్న దాడులను అరికట్టే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ సంఘ కాపరులు నాయకులు, మరియు స్థానిక సంఘ పెద్దలు, ఎం ఏ రత్నకుమార్, ఎమ్మెల్సీ శేఖర్, స్త్రీల సమాజం వారు, యూత్ సభ్యులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ యొక్క సభ దేవుని మహిమార్థమై జరిగినది.

సేవలే గుర్తింపును తెస్తాయి

విశాలాంధ్ర - నరసన్నపేట : ఉపాధ్యాయులకు సేవలే గుర్తింపును తెస్తాయని మండల విద్యా శాఖాధికారి-1, ఉప్పాడ శాంతారావు అన్నారు. బుధవారం స్థానిక సత్యవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులు, పాగోటి వాసుదేవరావు పదవీ విరమణ సంధర్భంగా వాసుదేవరావు దంపతులుకు మండల విద్యాశాఖాధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. ఈ సంధర్భంగా ఎం.ఈ.ఓ, శాంతారావు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో ఉపాధ్యాయులకు వారి వద్ద చదువుకున్న విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నతమైన ఉద్యోగాల్లో, పదవుల్లో ఉండటమే వారికి సంతృప్తిని ఇస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.ఈ.ఓ-2, పి.దాలినాయుడు, ఏపిటిఎఫ్-1938 సంఘ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.